## ప్రజలను రక్షించడంలో
# ప్రభుత్వం నిర్లక్ష్యం






శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు : 10

# ప్రజల క్షేమమే లక్ష్యం



ఎడతెరిపిలేని వర్ష బీభత్సం జిల్లా కకావికలం

జలమయమైన మెతుకు సీమ.. 40 ఏళ్ల తర్వాత భారీ వర్షం

ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించాలి.

జిల్లాలో భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో పాలన యంత్రాంగం తీరు అభినందనీయం

యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును చరవాణి ద్వారా ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భారీ వర్షాలు వరదలపై జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన సహాయక చర్యలను వివరించిన జిల్లా కలెక్టర్ రాహుల్

పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గౌరవ వందన స్వీకరించిన ముఖ్యమంత్రి



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) 28 ఆగస్టు**

ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.మెదక్ జిల్లాలో గురువారం సాయంత్రం ఒక గంట పాటు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సాయంత్రం ఐదు 5.20 నిమిషాలకు మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు.
అధికారులతో సమీక్షించిన అనంతరం ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి 6.20కు తిరుగు ప్రయాణమయ్యారు.భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ - మిగతా2లో





# నీట మునిగిన కాలనీ స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, ఆగస్టు 27(ప్రజా జ్యోతి న్యూస్)** కుండ పోత వర్షానికి పట్టణ పరిధిలోని డ్రీమ్ ఇండియా కాలనీ, ఇతర ప్రాంతాలు నీట మునిగాయి ఇళ్లల్లోకి నీరు చేరింది. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు కాలనీలలో స్వయంగా వరద నీటిలోనికి దిగి నీట మునిగిన ఇళ్లను ప్రవాహాన్ని స్వయంగా తమఫోన్ లో ఫోటోలుతీసి ఉన్నత అధికారులకు పంపించారు. అధికారులతో స్వయంగా చరవాణి ద్వారా మాట్లాడారు. కాలనీ వాసులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నీట మునిగిన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆధైర్య పడకండి అండగా ఉంటానని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. వర్షపు నీటిని బయటకు పంపించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అక్కడికి వచ్చిన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వర్షం కురుస్తున్నందున అధికారులు పర్యవేక్షిస్తూనే ఉండాలని తెలిపారు. ప్రజలు కూడా



అప్రమత్తంగా ఉండి ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలని ప్రజలకు తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు గా మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, ఆగస్టు 28(ప్రజా జ్యోతి న్యూస్ )** గురువారం శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కొత్తూర్ శివారులో గల నారింజ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యంగా వరద నీటి ఉధ్రితిని నిరంతరం పర్యేక్షించాలని అధికారు లను అదేశంచారు .ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాలలో నివాసముండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని, నీళ్లలో ఉన్న కరెంటు పోల్స్ ను తాకడం మరియు దగ్గర నుండి వెళ్లడం చేయరాదని పొంగి పొర్లే వాగులు వంకలను చూడటానికి వెళ్లకూడదని జలాశయాలు నిండుకుండల మారి ప్రమా దాలు జరిగే అవకాశం ఉంటుందని పొంగి పోరిలే వాగులను దాటడానికి ప్రయత్నించ కూడదని అన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సైతం లెక్క చేయకుండా నియోజవర్గం లో పర్యటిస్తూ వివిధ శాఖల అధికారులను తగిన సూచనలను చేస్తూ



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటి కప్పుడు తగు చర్యలు తీసుకోవాలని పలు శాఖల అధికారులను ఆదేశించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే తో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పాక్స్ చైర్మన్ మచ్చేందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి పట్టణ అధ్యక్షులు మోహియోద్దీన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్ ,మాజి సర్పంచ్ లు కరణ్ రాజ్ ,జగదీష్, శంకర్, కొత్తూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రమేష్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ ,అరుణ్, పాప్ నాథ్,భీమ్ రావు రాథోడ్, నవీన్ తేజ, శశి వర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్వీ నాయకులు ఫయాజ్, యేసు, అతీఫ్, రౌఫ్, రాజు, శివరాజ్ తదితరులు ఉన్నారు.

# శాలిపేటలో నీటిలో మునిగిన పంట పొలాలు

**ఁఅలుగు పారుతున్న అంబాజీపేట పెద్ద చెరువు చిన్నశంకరంపేట( ప్రజా జ్యోతి)** చిన్నశంకరంపేట మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని శాలిపేట నల్లచెరువు అలుగు పాడడంతో, సిక్కులోని కుంట తెగిపోయి పంట పొలాల నుంచి నీరు వెళ్లడంతో సుమారు 20 ఎకరాల పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని, శాలిపేట గ్రామానికి చెందిన మల్లక్కల రవి రెండు ఎకరాలు, అంకం బాలయ్య కు



చెందిన మూడెకరాలు, నల్ల మల్లయ్య కు చెందిన నాలు ఎకరాలు, జనగారి రామస్వామికి చెందిన రెండు ఎకరాలు, పూర్తిగా నీటిలో మునిగి పోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్నశంకరంపేట, సూరారం, చందంపేట, టీ మాందాపూర్, మదూర్ గ్రామాలలో నీటిలో మునిగి వరి పంటలు.ఈ భారీ వర్షాలకు పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చందంపేట-రుద్రారం గ్రామాల మధ్య ఉన్న వంతెన పై నుంచి నీ వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో చందంపేట నుంచి చిన్న శంకరంపేటకు రాకపోకలు నిలిచిపోయాయి. టీ. మాందాపూర్, మదూర్, ధర్పల్లి, సూరారం, ఉప్పు లింగాపూర్,ధర్పల్లి రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలో చెరువు, కుంటలు నిండిపోయి అలుగులు పారుతున్నాయి. ఆయా గ్రామాలలో రోడ్ల పై నుండి మీరు వెళ్తున్న గ్రామాలలోని రోడ్లపై తాడుతో చూచిక బోర్డు ఏర్పాటు చేస్తున్నారు. తాసిల్దార్ మాలతి, ఎంపీడీవో దామోదర్, స్థానిక ఎస్ఐ నారాయణ, ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలు అత్యవసరమైన ఇంటి నుండి వెళ్లాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు. ఇల్లు కూలిపోయిన వారికి తాత్కాలికంగా ఉండడానికి వసతి సమకూర్చున్నారు.

## పలు మండలా గ్రామాలలో ఉన్న రోడ్డు సమస్యలపై స్థానిక ఎంపీడీఓ కి మెమోరండం

అందజేసిన బిజెపి మండల అధ్యక్షులు ఎంజి దుర్గయ్య



**జహీరాబాద్, ఆగస్టు 28(ప్రజా జ్యోతి న్యూస్)** గురువారం జహీరాబాద్ మండలంలోని రాయిపల్లి హుగ్గెల్లి అల్గోల్ దిడిగి బుర్దిపాడు బూచినెల్లి షేకాపూర్ మల్చెల్మ అనేగుంట గ్రామాలలో ఉన్న రోడ్డు సమస్యలపై స్థానిక ఎంపీడీఓ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాలలో సమస్య లు అస్తవ్యస్థగా ఉన్నాయని ఎన్నికలు నిర్వ హించని కారణంగా ఎవరు పట్టించుకునే నాధుడు లేదని ప్రత్యేక అధికారులు కూడా సక్రమంగా సమస్యలు పరిష్కరించడం లేదని ఈ సందర్బంగా బిజెపి మండల అధ్యక్షులు ఎంజి దుర్గయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ విశ్వనాథ్ యాదవ్ మండల్ ప్రధాన కార్యదర్శి గాజుల జగనాథ%శీ% ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి నర్సిములు నాయకులు సంగారెడ్డి అంజన్న రాము,సి హెచ్ కృష్ణ, రాజిరెడ్డి వేణు ఖద్దే సంతోష్ లక్ష్మరెడ్డి రాజు మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుండ పోత వర్షంతో తెగిపోయిన రోడ్లకు మరమ్మత్తులు చేసిన అధికారులు...

- పంచాయతీ ఇరిగేషన్ అధికారత్వం గ్రామ యువకుల సహకారం ఎంతో ముఖ్యమంటున్నారు



**మనోహరాబాద్, ఆగస్టు 28( ప్రజా జ్యోతి )** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న కొండపోత వర్షాలకు మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్, కేశవ అయిన కుంట అల్లుకుపోరడంతో కల్వర్టు కుంగిపోయి రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని ఊర చెరువులోకి వెళ్లేందుకు గురువారం, పంచాయతీ కార్యదర్శి తో పాటు ఇరిగేషన్ ఏ ఈ డి ఈ గ్రామ వార్డు సభ్యులు యువకులు ముందుండి. జామైన పాత కల్వర్టును తీసివేసి నూతన జెసిబి సహాయంతో కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి కాయితి సంతోష్ కుమార్, ఆధ్వర్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎంపీటీవో సహకారంతో కల్వర్టు కావలసిన మెటీరియల్ ఏర్పాటు చేసి కుంట పొంగిపొర్లుతున్న నీళ్లు వెళ్లే విధంగా ప్రజలకు రాకపోకలు ఇబ్బందులు కలగకుండా చూసి ముందుండి పనులు నడిపించిన కాయతి సంతోష్ కుమార్ కు పంచాయతీరాజ్ సిబ్బంది ఇరిగేషన్ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. గ్రామ అభివృద్ధి కి తోడ్పడుతున్న పంచాయతీరాజ్ అధికారులకు కొండాపూర్ గ్రామ ప్రజలు యువకులు పెద్దలు ఎప్పుడు రుణపడి ఉంటారని తెలియజేశారు.

# ప్రజలను రక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

మూసీ సుందరీకరణపై ఉన్నచిత్తశుద్ధి
వరద ప్రభావిత ప్రాంతాలపై ముఖ్యమంత్రికి లేదు
వరద నివారణ చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది.
నిజాంసాగర్ ను ముందుగానే గేట్లు ఎత్తుంటే... బ్యాక్ వాటర్ ఇంతగా రాకుండా ఉండేవి.
24 గంటల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నిద్రావ్యవస్థలోనే జిల్లా యంత్రాంగం.
త్రాగునీరు, ఆహారంను సైతం అందించలేని దౌర్భాగ్య దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం నెలకొంది.
మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు



మెదక్ (ప్రజాజ్యోతి ). రాష్ట్ర ప్రభుత్వం వరద నివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విపలమై పోయింది. వరద నివారణ చర్యలు చేపట్టక ఇద్దరు యువకులు మరణించడం దురదృష్టకరమని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. మెదక్ జిల్లాలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఏర్పడిన వరద ప్రభావిత ప్రాంతాలు అయిన హావేళిఘణపురం మండలంలో బూర్గుపల్లి,వాడి రాజపేట్ గ్రామాల్లో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లు గురువారం పర్యటించారు. వరదలో ఆటోలో కొట్టుకపోయి ఇద్దరు మరణించడం బాధాకరం అని ఆయన అన్నారు. గంటల పాటు ఎదురుచూసినా సాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇద్దరు గల్లంతు అయి ప్రాణాలు కోల్పోయారని అన్నారు.వరదలో కొట్టుకపోయి చనిపోయిన సత్యనారాయణ మృతుదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపి ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వరద నివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విప్లమై పోయింది. వరద నివారణ చర్యలు చేపట్టక ఇద్దరు యువకులు మరణించడం దురదృష్టకరం. రాజుపేట గ్రామానికి చెందిన సత్యనారాయణ,యాదగౌడ్ ఇద్దరి ఆటోలు మెదక్ లో ఉన్న వాళ్ల పిల్లలను తీసుకురావడానికి బయలుదేరారు. మార్గమధ్యలో వరద ఉధృతి ఎక్కువగా కావడంతో వరదలో ఆటో కొట్టుకపోయి ఒక కరెంటు స్తంభానికి ఇద్దరు పట్టుకున్నారు.ఆ కరెంట్ స్తంభం పైనే మూడు నాలుగు గంటల నుండి జిల్లా యంత్రా గానికి సమాచారం ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. వరద ఉధృతి ఎక్కువ కావడంతో కరెంటు స్తంభం కొట్టుకపోవటంతో వీళ్ళిద్దరూ చనిపోయారు.ఇలాంటి సమయంలో హెలికాప్టర్ ద్వారా గాని ఎస్ డి ఆర్ ఫ్ బృందాల ద్వారా గాని వాళ్ళ ప్రాణాలను కాపాడే అవకాశం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేయలేకపోవుకోవడంతో వాళ్ళు ప్రాణాలు కోల్పోయారు.నిన్న గవర్నమెంట్ చర్యలు భాగంగా హెలికాప్టర్ తెప్పిస్తే ఇద్దరి ప్రాణాలు కాపాడి అవకాశం ఉండేది. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం . ముందస్తు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం అని అన్నారు. నిజాంసాగర్ కు వచ్చిన వరద ఉధృతిని గేట్ల ద్వారా ఎత్తి దిగువకు వదిలేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. ఈ బ్యాక్ వాటర్ వలన ఈ గ్రామాలలో పంట నష్టం తీవ్రంగా జరిగింది. వాడి గ్రామం నుండి రాజపేట వరకు మార్గమధ్యలో రోడ్డు ధ్వంసం అయ్యింది,కరెంటు స్తంభాలు విరిగి రోడ్లపై పడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రివ్యూ పెట్టి పరిస్థితిని కనుక్కోవాల్సింది పోయి మునినది సుందరకరణ రివ్యూ పెట్టడం పై మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలేకుండా పోయిందన్నారు. రెండు రోజులుగా హవెలి ఘనపూర్ మండలంలో ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా, త్రాగునీటి వసతి కూడా లేదు. ఇలాంటి గ్రామాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రజలకు తాగడానికి త్రాగునీటిని తినడానికి భోజనం వసతులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇలాంటి పరిస్థితులలో ఒక హెలికాప్టర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రులకు ముఖ్యమంత్రులకు బీహార్ ఇతర రాష్ట్రాలు తిరగడానికి హెలికాప్టర్ వస్తుంది కానీ ప్రజల ప్రాణాలు కాపాడడానికి హెలికాప్టర్ రాకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ వరదల్లో నష్టం జరిగిన ప్రతి రైతుకు ఎకరాకు 25000 ఆర్థిక సాయం అందించాలని, వరదలో ఇద్దరు చనిపోయిన సత్యనారాయణ, యాదవ్ గౌడ్ కుటుంబానికి చెరో 25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా దూప్సి సింగ్ తండా ప్రజలు రెండు రోజుల్లో వాటర్ లోనే ఉన్నారని త్రాగడానికి త్రాగు నీటిని తినడానికి భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం ద్వారా దొరకని యాదవ్ గౌడ్ శవాన్ని వెతికి వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోరారు. వీరితోపాటు మాజీ సర్పంచ్ చెన్నా గౌడ్, యామి రెడ్డి ,సాయ గౌడ్ , నాయకులు బిక్షపతి రెడ్డి ,హన్మంత్ రెడ్డి , సిద్దిరాంరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , సాప. సాయిలు , శ్రీనివాస్ ,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ చైర్మన్ గంగ . నరేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్డిఆర్ఎఫ్ బృందం

**మెదక్ (ప్రజాజ్యోతి )28 ఆగస్టు :** జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో పురిటి నొప్పులతో బాధపడుతున్న నిండు గర్భిణీని వాగు దాటించి ఆస్పత్రికి తరలించిన విపత్తు సహాయక బృందం హవేలీ ఘన్పూర్ మండలం వాడి గ్రామం నుండి పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తక్షణ చర్యలో భాగంగా బూరుగుపల్లి గ్రామం నుండి ఎస్డి ఆర్ ఎఫ్ బృందం సహాయంతో మెదక్ మాతా శిశు సంరక్షణ కేంద్రం కు ఆసుపత్రికి తరలించారు. వెంటనే వైద్యులతో మాట్లాడి వైద్య చికిత్సలు అందించాల న్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు తమ ప్రాణాలు సైతం లెక్కచేయ కుండా ప్రజలను రక్షించేందుకు ఎస్డిఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉంటుంద న్నారు. జిల్లాలో వరద




సహాయక చర్యల్లో సేవలు అభినందనీయ మన్నారు.

# విస్తారంగా కురుస్తున్న వర్షాలు అత్యవసర మైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు



**జహీరాబాద్, ఆగస్టు 28(ప్రజా జ్యోతి న్యూస్ )** కామారెడ్డి ఎల్లారెడ్డి నిజాంబాద్ ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాగో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యవర్గ సభ్యులు మాదినం శివప్రసాద్ కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గత మూడు రోజుల నుండి ఏడోతెడుపు లేకుండా ఆకాశానికి చిల్లు పడినట్లు విస్తారంగా వర్షం కురుస్తుంది కాబట్టి అత్యవసరమైతే తప్ప వీలైనంతవరకు ప్రజలు సురక్షిత స్థలాల్లో ఉండాల్సిందిగా విద్యుత్ స్తంభాల దగ్గరికి కానీ చెట్ల దగ్గరికి గానీ చెరువు కుంటల దగ్గర కానీ వెళ్లరాదని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టాలని అధికారులు జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు నీట మునిగిన ప్రజలకు సురక్షిత స్థలాలకు చేర్చాల్సిందిగా వారికి అన్ని రకాలుగా ఆదుకోవాలని రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నాయి. కాబట్టి ప్రజలకు మరోమారు విజ్ఞప్తి చేస్తున్నాం అత్యవసరమైతే తప్ప వీలైనంతవరకు బయటికి రావద్దు ఈ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# హెూమియోవైద్యశాలలో మెరుగైన సేవలు అందిస్తున్నాం

ప్రముఖ హెూమియో వైద్యురాలు డాక్టర్ అవంతి




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 28:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని ప్రభుత్వ హెూమియో వైద్యశాల (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ఆసుపత్రికి వస్తున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ ఆర్, అవంతి వివరించారు.డాక్టర్ అవంతి, స్థానిక విలేకరులతో మాట్లాడుతు హెూమియో వైద్యం ద్వారా దీర్ఘకాలిక రోగాలు కూడా సకాలంలో తగ్గుముఖం పడతాయని ప్రతి ఒక్కరూ హెూమియో సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. హెూమియో వైద్యశాలలో జాయింట్ పెయిన్, అదేవిధంగా వెన్నుపూస సమస్యలు, చర్మవ్యాధులు తదితర వ్యాధులకు చికిత్సలు సకాలంలో అందిస్తామని ఆమె తెలిపారు.కీళ్ల నొప్పులు, ఊపిరితిత్తులు, సమస్యలకు కూడా చికిత్సలు అందజేస్తామన్నారు. ప్రతినెల సుమారుగా నాలుగు నుండి 500 మంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. చికిత్సలు చేయించుకున్న అందరికీ అందుబాటులో ఉన్న మందులు కూడా అందజేస్తున్నట్లు డాక్టర్ అవంతి అన్నారు. తమ హెూమియో వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెూమియో ఆసుపత్రి అందిస్తున్న సేవలకు అందరూ సహకరించాలని డాక్టర్ అవంతి, విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు



పంటల నష్టానికి తక్షణ సహాయం అందించాలి
సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జిల్లాలుద్దీన్

**జహీరాబాద్, ఆగష్టు 27(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లాలో విస్తారంగా కురిసిన అకాల వర్షాల వల్ల పలు మండలాల్లో పంటలు దెబ్బ తిన్నాయని, రైతులు తీవ్రనష్టాలను ఎదుర్కొం టున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జిల్లాలుద్దీన్ ఆందోళన వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్న, కంది, పత్తి వంటి పంటలు విస్తారంగా నష్టపోయి రైతులు కష్టాల్లో మునిగి పోయారని ఆయన తెలిపారు.ఇప్పటికే అధిక విత్తన, ఎరువుల ధరలు,పెరిగిన డీజిల్ రేట్లతో రైతులు అప్పుల పాలై ఇబ్బందులు పడు తుండగా, ఇప్పుడు అకాల వర్షం మరో దెబ్బ కొట్టిందని అన్నారు. అనేక మంది రైతులు సాగు కోసం ప్రైవేట్ అప్పులు చేసి విత్తనాలు వేసారని, వానలతో పంటలు చెదిరిపోవడం వల్ల వారి కష్టాలపై నీళ్లు జలిపించబడిందని ఆయన వాపోయారు.



రైతు కష్టాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగ ణించాలని డిమాండ్ చేస్తూ, ప్రతి ఎకరాకు తగిన పరిహారం వెంటనే ప్రకటించా లని, పంటల అంచనా పనులను త్వరిత గతిన పూర్తి చేసి బాధిత రైతులకు సహాయం అందించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అంతేకాకుండా వ్యవసాయ రుణాల మాఫీ, ఉచిత విత్తనాలు ఎరువుల పంపిణీ వంటి ఉపశమన చర్యలు తక్షణమే చేపట్టా లని ఆయన సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..రైతు రక్షణ లేకుండా దేశానికి భవిష్యత్తు లేదు. వర్షాలతో పంటలు నష్ట పోయి రైతు ఆత్మహత్యల దారిలో నెట్ట బడకుండా ఇప్పుడే ప్రభుత్వం ముందుకు రావాలి. రైతు సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ రైతులతో పాటు ఉంటుంది. రైతుల కోసం అవసరమైతే ఉద్యమానికి దిగడానికి సిద్ధమే అని స్పష్టం చేశారు. జిల్లా లోని గ్రామీణప్రాంతాల్లో అధికారులు తక్షణమే పర్యటించి రైతులను ధైర్యం చెప్పాలని, బాధిత రైతులకు సాయ పడి వారిని ఆదుకో వాలని డిమాండ్ చేశారు.

# అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి



– దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దౌల్తాబాద్, ఆగస్టు 28 ప్రజా జ్యోతి** అకాల వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి, దొమ్మాట, గాజులపల్లి గ్రామాల చెరువులను, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు పోవడంతో రోడ్లన్నీ ధ్వంసమై రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అన్నారు. రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. విద్యుత్ వైర్లు ముట్టుకోదని ఏదైనా సమస్యలు ఉంటే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. అకాల వర్షాల మూలంగా పంటలు దెబ్బతిన్నాయని అధికారులు పరిశీలన చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. రాయపోల్ మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు బారులు తీరడంతో అక్కడున్న రైతులతో మాట్లాడారు. ఒకవైపు అకాల వర్షాలు మరోవైపు యూరియా కోసం మూలంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి అవసరమైన మేర యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ రణం శ్రీనివాస్ గౌడ్, దౌల్తాబాద్, రాయపోల్ మండలాల అధ్యక్షులు రహీముద్దీన్, వెంకటేశ్వర శర్మ, రాష్ట్ర యువజన నాయకులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్లు పూజిత వెంకటరెడ్డి, మోహన్ రావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాదాస్ నవీన్ మురళి గౌడ్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా వీహెచ్ పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్,ఆగష్టు 28(ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని వీఎచ్ పిఎస్ కార్యాలయంలో వీఎచ్ పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీఎస్ పిహెచ్ జిల్లా కోకన్వీనర్ రాయికోటి నరసింహులు మాట్లాడుతూ... అచేతన స్థితిలో ఉన్న వికలాంగ సమాజానికి అస్థిత్వాన్ని ఆత్మగౌరవాన్ని, హక్కుల చైతన్యాన్ని, ధైర్యాన్ని, సైర్యాన్ని అందించిన నాయకుడు, పెన్షన్ పెంపుకు ప్రధాన కారకుడు, తెలుగు రాష్ట్రాలు ప్రకటించిన ఆసరా, చేయూత పథకాలకు ఆద్యుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ప్రపంచ భూ భాగంలో ఎక్కడా కూడా లక్షలాది మంది వికలాంగులతో ఉద్యమం జరగలేదు. అది ఒక్క తెలుగు నేల మీదనే జరిగింది. అలాంటి గొప్ప మానవీయ ఉద్యమ నిర్మాత మందకృష్ణ మాదిగ అన్నారు. ఆ ఉద్యమానికి సారథ్యం వహించింది వికలాంగుల హక్కుల పోరాట సమితి.నేడు విహెచ్ పిఎస్ ఆవిర్భావించిన రోజు సందర్భంగా వికలాంగు లను ఏకం చేసి, వారిని ఒక పోరాట శక్తిగా మలిచి పాలకులను శాసించి, పలు డిమాండ్ల ను సాధించేలా ఉద్యమించిన తీరును, నేడు వికలాంగులకు 4 వేల పెన్షన్ తెలంగాణలో, 6 వేలు ఆంధ్రప్రదేశ్లో పొందుతున్నారంటే, అది పాలకులో, పార్టీలో ఇచ్చిన ఫలితం కాదు "యంఆర్ పిఎస్ – విహెచ్ పిఎస్" సాధించిన పోరాట ఫలితం. అలా చేసిన ఎన్నో పోరాటా లను గుర్తుచేస్తూ దివ్యాంగ సోదరులందరికీ మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎస్ పిఎస్ జిల్లా నాయకురాలు వసీమా డివిజన్ నాయకురాలు విజయలక్ష్మి నాయకులు సంగమేశ్వర్, రాములు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## రెండు పెంకుటిల్లు గోడ కూలి రోడ్డుపై పడడంతో ప్రజలు ఇబ్బందులు....



**మనోహరాబాద్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ పట్టణంలో రెండు పెంకుటిల్లు గోడలు కూలి రోడ్డుపై పడడంతో ప్రజలు ఇబ్బందులు పడడం గమనించిన పంచాయతీ సెక్రటరీ ప్రియాంకతో పాటు, మాజీ తాజా సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, గ్రామంలో పాక్షికంగా దెబ్బతిన్న పెంకుటిల్లు ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు చేర్చారు. వీరికి అవసరమైన సరుకులు పంపిణీ చేస్తామని హామీ ఇస్తూ వారిని పాత పెంకుటిల్లలో లేకుండా సురక్ష ప్రాంతాలకు తరలించారు. పాక్షికంగా దెబ్బతిన్న పెంకుటిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని బిజెపి తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదు

ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 28 :** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మెదక్ జిల్లాలో వాగులు వంకలు పొంగిపొరుగుతున్న నేపథ్యంలో గురువారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మెదక్ నుండి శివాయపల్లి మక్త భూపతిపూర్ తిమ్మానగర్ వెళ్లే బ్రిడ్జ్ వరద ఉధృతికి కోతకు గురై బ్రిడ్జి ను పరిశీలించారు. అనంతరం హవెలిఘనపూర్ మండలం సర్ధన గ్రామం వరదకు ముప్పు ప్రాంతంగా గుర్తించిన అధికారులు గ్రామ ప్రజలను మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వారిని అక్కడికి తరలించారు. వారిని పరామర్శించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మమ్మల్ని మా గ్రామం నుండి ఈ జికెఆర్ గార్డెన్ కు తీసుకువచ్చారు కానీ కనీస వసతులు కల్పించలేదని అని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... దంతేపల్లి, కాట్రియల్ , కొచ్చేరువు తండా చెరువులు వరద ఉధృత్రికి తెగిపోయి ఆ వరద నీటి ప్రవాహం మెదక్ నుండి శివాయపల్లి వెళ్లే దారిలో బ్రిడ్జ్ కోతకు కురికావడంతో రాకపోకలు నిలిచిపోయాయి అని అన్నారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.ముప్పులో ఉన్న సర్ధన గ్రామ ప్రజలను బుధవారం రాత్రి మెదక్ జికెఆర్ గార్డెన్ కు తరలించారు వర్షాలకు చలికి,వణుకుతున్న ప్రజలకు దుప్పట్లు ఏర్పాటు చేయలేకపోయారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదా ఆగ్రహం వ్యక్తం చేశారు. పునరావాసం కల్పించారు కానీ సౌకర్యాలు మర్చిపోవడం దురదృష్టకరంమని మండిపడ్డారు.పోచారం ప్రాజెక్టు సేఫ్ గా ఉండటం వలన సర్ధన ప్రాంత ప్రజలకు ముప్పు తప్పడంతో కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి సర్ధన ప్రజలను వారి గ్రామామానికి పంపవలసిందిగా కోరారు. శివయ్యపల్లి మక్త భూపతి తిమ్మానగర్, గ్రామాలకు అదేవిధంగా హవెలిఘనపూర్ మండలంలోని తిమ్మాయిపల్లి, బ్యాతోల్,ధూప్ సింగ్ తండా, రాజపేట్, కాప్రాపల్లి గ్రామ ప్రజలకు త్రాగడానికి త్రాగునీరు, భోజన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైతే హెలికాప్టర్ ద్వారా కూడా ప్రజలకు త్రాగునీరు, భోజన సౌకర్యం అందించాలని కోరారు. వరద ఉధృతికి రోడ్లు, కోతకు గురైన రాకపోకలు బంద్ అయిన గ్రామాలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి త్రాగునీటి ఎలక్ట్రిసిటీ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితోపాటు జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, నాయకులు కిష్టయ్య,మోహన్, బాలయ్య, సిద్దిరాములు, రాంచంద్రరెడ్డి,సతీష్ రావు,రావి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు భీమరి.కిషోర్,జయరాజ్,ఆర్ కె శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# వరద బాధితులను అండగా ఉంటాం...



-కాంగ్రెస్ ఇంచార్జ్ పూజలు హరికృష్ణ

**సిద్దిపేట, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి)బీ-ఉ**వరదల ములంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన శ్రీనగర్ కాలనీ, బారాహిమామ్, కొత్త బస్టాండ్ ప్రాంతాలలో నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వరద వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, వారికి స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వాటర్ క్యాన్లను, ఆహార ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారిని పట్టించుకోవటం లేదన్నారు. ఇప్పటికైనా కౌన్సిలర్లు ప్రజల ఇబ్బందులను తెలుసుకొని వార్డులో తిరిగి ప్రజల కష్టాలను తీర్చాలని హరికృష్ణ కోరారు. తమ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇప్పటికే పట్టణ వ్యాప్తంగా అన్ని వార్డుల్లో తిరుగుతూ ప్రజల కష్టాలు తెలుసుకుంటున్నారని, ఎప్పటికప్పుడు పట్టణంలో జరిగిన నష్టాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకట సామి దృష్టికి తీసుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు ఎవరు చెరువులు, కాలువల వద్దకు వెళ్ళవద్దని, పట్టణంలో ఎవరు బయట తిరగవద్దని ముఖ్యంగా చిన్నపిల్లలు రోడ్లపైకి రా వద్దని మ్యాన్ హొల్స్ తీసి ఉన్నందున ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఎవరికి ఎలాంటి సహాయం కావాల్సి వచ్చిన తమ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేశామని, అత్యవసరం ఉన్నవారు 9701221670 నెంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ నాయకులు పాల్గొన్నారు..

## భారీ వర్షాలకు పలు రైలు రద్దు

మిర్జాపల్లి స్టేషన్ మాస్టర్ ప్రసన్న

**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** కురుస్తున్న వర్షాలకు పలు రైలు ను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసినట్లు చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ ప్రసన్న బుధవారం తెలిపారు. బిక్నూర్ -తలమడ్ల సెక్షన్ లో సెక్షన్లు ట్రాక్ పైకి ట్రాక్ వరద నీరు చేయడంతో పలు రైళ్లను దారిమళ్లించినట్లుతెలిపారు. కాచిగూడుమెదక్ ట్రైన్ ను, అక్కడంపేట మెదక్ పరిధిలో ముంబై- లింగంపల్లి, ఓఖా రామేశ్వరం, భగత్ కి కోటికాచిగూడ కాచిగూడ, నిజామాబాద్ తిరుపతి (రాయలసీమ) ఎక్స్ప్రెస్ లైలను రద్దు చేశారు. కాచిగూడుమెదక్ ట్రైన్ ను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే స్టేషన్ మాస్టర్ ప్రసన్న తెలిపారు

## భారీ వర్షాలతో జిల్లా అతలాకుతలం

వరదల కారణంగా మెదక్ జిల్లాలో భారీ నష్టం

మంత్రి వివేక్ వెంకట్ స్వామి



**మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 28 :** భారీ వర్షాలతో జరిగిన వరద నష్టాన్ని అంచనా మేరకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి గురువారం మెదక్ జిల్లా వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు హవేలీ ఘనపూర్ మండలం లింసాన్పల్లి తండా వల్లే దారి, తిమ్మాయపల్లి వెళ్లే మార్గంలో ని బ్రిడ్జ్ తిమ్మాయ పల్లి వెళ్లే మార్గంలోని బ్రిడ్జ్ ను బూరుగు పల్లి రోడ్డును మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా భారీ వర్షాలు వరదలు జిల్లాను అతలా కుతలం చేశాయని భారీ నష్టం ఏర్పడిందన్నారు వరద నష్టాన్ని అంచనావేసి తద్వారా చర్యలు తీసుకుం టామన్నారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి అదృశ్యం



**బెజ్జంకి ప్రజాజ్యోతి ఆగస్టు 28 :** కుటుంబ కలహాలతో వ్యక్తి అదృశ్యం అయిన ఘటన మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన రాగి రాజేష్ (42) బుధవారం ఉదయం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని కొడుకు అజయ్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బోయిని సౌజన్య తెలిపారు.

# ప్రజలు అధైర్య పడవద్దు పాలనయంత్రాంగం అండగా ఉంది

వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

ఇప్పటికే జిల్లాకు వరద సహాయానికి కోటి రూపాయలు

అత్యధిక నిధుల మంజూరుకి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

సర్ధన గ్రామా బాధితులకు పరామర్శ

వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి విపత్తు నిర్వహణ, ఆర్మీ బృందాలు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగాయి

రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

మెదక్ కలెక్టరేట్లో జిల్లా యంత్రాంగంతో మంత్రి సమీక్ష సమావేశం



**మెదక్ (ప్రజాజ్యోతి )28 ఆగస్టు** వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని అత్యధిక నిధుల మంజూరు కి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒరిస్సాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు 40 సంవత్సరాలలో మెదక్ జిల్లాలోఇంత మేరకు అత్యధిక భారీ వర్షపాతం చూడలేదన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వరదల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని తక్షణ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించినట్లు వివరించారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరద నీరు చేరి మెదక్ నియోజకవర్గ శాసనసభ్యు లు మైనపల్లి రోహిత్ రావు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని వాతావరణ ప్రతికూల ప్రభావంతో హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు నిమగ్నమై వారిని పునరావస్ కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. ఏ సమయంలోనైనా మెదక్ జిల్లాకు రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జిల్లా అధికారులు సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామని వివరించారు. అనంతరం ఇరిగేషన్ వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల వారీగా వరద నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితిలను సమర్థవం తంగా ఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు.మెదక్ జిల్లా భారీ వర్షాలు వరద ఉధృతిపై హవేలి ఘనపూర్ మండలం జలదిగ్బంధంలో చిక్కుకుందని అత్యధికంగా 300 మిల్లీమీటర్లు మీటర్స్ వర్షపాతం నమోదయిందని తెలిపారు.పాపన్నపేట నిజాంపేట్ శంకరంపేట్, రామాయంపేట మండలాల్లో 200 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది అన్నారు. ఎస్డిఆర్ఎఫ్ (03) బృందాల సిద్ధంగా ఉన్నాయని, 40 మంది ఆర్మీ బెటాలియన్ రంగాల్లో ఉందన్నారు, రామాయంపేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్లైన్ డ్యామేజ్ అవ్వడం జరిగిందని వెంటనే పునరుద్ధరిం చడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ , రోడ్ల భవనాల శాఖ,ఇరిగేషన్ వరద నష్టాలను శాఖలు. తాత్కాలిక మరమ్మత్తులపై దృష్టి సారించారని, వరద ఉధృతి తగ్గిన వెంటనే . శాశ్వత మరమ్మత్తులపై చర్యలు చేపడతామన్నారు. ఆర్డీవోలుమండల ప్రత్యేక అధికారులు, పోలీస్ యంత్రాంగం ఎప్పటిక ప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు నిమగ్నమై ఉందన్నారు అనంతరం మంత్రివర్యులు పునరావాస కేంద్రాలలో ప్రజల సౌకర్యాలు అడిగి తెలుసుకు న్నారు, హెల్త్ క్యాంపును సందర్శించి ఎటువంటి అనారోగ్య పరిస్థితి తలెత్త కుండా చికిత్సలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల తర్వాత అలుగు పోసిన ఖాదర్ చెరువు

-చేపల పెంపకానికి అనుకూలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య



**ఆందోలు, ఆగస్టు 28, (ప్రజాజ్యోతి)** :మూడు దశాబ్దాలుగా అలుగు పోయని ఖాదర్ చెరువు గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం అలుగు పోసింది. మండలంలోని కన్సాన్ పల్లి ఖాదర్ చెరువు అలుగు పోయడం పట్ల గ్రామస్తులు, రైతులు, మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఖాదర్ చెరువు అలుగు పోయడం తమ జీవితంలో మొదటిసారి చూస్తున్నామని యువకులు, నడివయస్కులు మాట్లాడుకుంటూ గతంలో ఈ చెరువు ఎప్పుడు అలుగు పోసిందో తమ పెద్ద వారిని అడిగి తెలుసుకున్నారు. అలుగు పారుతున్న విషయం తెలుసుకొని ముదిరాజ్ మత్స్యకారులు చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. గతంలో చెరువులో నీరు తక్కువగా ఉండడంతో చేపల పెంపకం పూర్తిస్థాయిలో చేపట్టలేకపోయామని, ఈసారి చెరువు పూర్తిగా నిండుకోవడంతో చేపల పెంపకం సజావుగా సాగుతుందని అన్నారు. ఖాదర్ చెరువుతోపాటు గ్రామంలోని మిగతా చెరువులు పూర్తి స్థాయిలో నిండుకోవడంతో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపల పెంపకం చేపట్టే అవకాశం ఉంటుందని, త్వరలోనే చెరువులు కుంటల్లో చేపల పెంపకం చేపడతామని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మొరుబోయిన ఈశ్వర్ అన్నారు.

## నష్ట పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి మారయ్య



**పాపన్నపేట (మెదక్ ) ప్రజాజ్యోతి :** భారీ వర్షాలతో వచ్చిన, వరదల వలన నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర జాగృతి బీసీ సెల్ అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య కోరారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గురువారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో జనావాసాలలోకి నీరు చేరి మనుగడ కష్టమైందని తెలుసుకున్న రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ జాగృతిరాలు కవిత ఆదేశాల మేరకు నాగ్సన్ పల్లి గ్రామాన్ని సందర్శించారు. పలు కుటుంబాలను పరామర్శించి 20 కుటుంబాలకు సుమారు 6 రోజులకు సరిపడ బియ్యము, పప్పులు, ఉప్పు, కారం, నూనె, సబ్బులు వంటి నిత్యావసర సరుకులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకోవడానికి ఎల్లపుడు జన జాగృతి సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. అయన వెంట నాయకులు రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నీటి గుండంలో పిచ్చి మొక్కల తొలగించుటకై యువకుల శ్రమదానం



**అందోలు, ఆగస్టు 28, (ప్రజాజ్యోతి):** పురాతన ఆలయం ఆవరణలో గల నీటి గుండం శుభ్రం చేయడానికి యువకులు గురువారం శ్రమదానం చేశారు. అందోలు మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో 200 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన ఈశ్వరాలయం ముందు గల రాతితో కట్టిన నీటిగుండం పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఈ సంవత్సరం భారీగా కురిసిన వర్షాలకు భూగర్భ జలం పైకి ఉబికి రావడంతో ఆలయం ముందు ఉన్న నీటి గుండం లోకి నీరు భారీగా వచ్చి చేరింది. 2020లో ఈశ్వరాలయం పునర్నిర్మాణ సమయంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈ బావి పూడిక తీశారు. బావి పూడిక తీసినప్పటినుండి బావిలోకి ఇంతలా నీరు వచ్చి చేరడం పట్ల యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ నీటి గుండం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేందుకై యువకులు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. తాము స్కూలుకు వెళ్తున్న రోజుల్లో ఈ బావిలో ఈత కొట్టేవాల్లమని, ప్రస్తుతం చెత్త చెదారం, పిచ్చి మొక్కలతో పేరుకుపోయిన భావి పరిసరాలను చూసి తాము చలించిపోయామని, పిచ్చి మొక్కలను తొలగించేందుకు కొంతమంది యువకులతో కలిసి పురాతన ఈశ్వరాలయం ముందు ఉన్న నీటి గుండంలోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసినట్లు ప్రకాష్, మణికంఠలు తెలిపారు.

# మూసీ సుందరీకరణపై ఉన్నచిత్తశుద్ధి...

వరద ప్రభావిత ప్రాంతాలపై ముఖ్యమంత్రికి లేదు...

వరద నివారణ చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది.

నిజాంసాగర్ ను ముందుగానే గేట్లు ఎత్తుంటే... బ్యాక్ వాటర్ ఇంతగా రాకుండా ఉండేవి.

24 గంటల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నిద్రావ్యవస్థలోనే జిల్లా యంత్రాంగం.

త్రాగునీరు, ఆహారంను సైతం అందించలేని దౌర్భాగ్య దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం నెలకొంది.

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు.



**హవేలి ఘనపూర్,:( ప్రజాజ్యోతి )** మెదక్ జిల్లాలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఏర్పడిన వరద ప్రభావిత ప్రాంతాలు అయిన హావేళిఘణపురం మండలంలో బూర్గుపల్లి,వాడి రాజపేట్ గ్రామాల్లో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లు గురువారం పర్యటించారు. వరదలో ఆటోలో కొట్టుకపోయి ఇద్దరు మరణించడం బాధాకరం అని ఆయన అన్నారు. గంటల పాటు ఎదురుచూసినా సాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇద్దరు గల్లంతు అయి ప్రాణాలు కోల్పోయారని అన్నారు.వరదలో కొట్టుకపోయి చనిపోయిన సత్యనారాయణ మృతుదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వరద నివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫ్లమై పోయింది. వరద నివారణ చర్యలు చేపట్టాక ఇద్దరు యువకులు మరణించడం దురదృష్టకరం. రాజుపేట గ్రామానికి చెందిన సత్యనారాయణ,యాదగౌడ్ ఇద్దరి ఆటోలు మెదక్లో ఉన్న వాళ్ల పిల్లలను తీసుకురావడం తీసుకురావడానికి బయలుదేరారు. మార్గమధ్యలో వరద ఉధృతి ఎక్కువగా కావడంతో వరదలో ఆటో కొట్టుకపోయి ఒక కరెంటు స్తంభానికి ఇద్దరు పట్టుకున్నారు.ఆ కరెంట్ స్తంభం పైనే మూడు నాలుగు గంటల నుండి జిల్లా యంత్రానంగానికి సమాచారం ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. వరద ఉధృతి ఎక్కువ కావడంతో కరెంటు స్తంభం కొట్టుకపోవటంతో వీళ్ళిద్దరూ చనిపోయారు.ఇలాంటి సమయంలో హెలికాప్టర్ ద్వారా గాని ఎస్ డి ఆర్ ఫ్ బృందాల ద్వారా గాని వాళ్ళ ప్రాణాలను కాపాడే అవకాశం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేయలేకపోవుకోవడంతో వాళ్ళు ప్రాణాలు కోల్పోయారు.నిన్న గవర్నమెంట్ చర్యలు భాగంగా హెలికాప్టర్ తెప్పిస్తే ఇద్దరి ప్రాణాలు కాపాడి అవకాశం ఉండేది. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం . ముందస్తు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం అని అన్నారు. నిజాంసాగర్ కు వచ్చిన వరద ఉధృతిని గేట్ల ద్వారా ఎత్తి దిగువకు వదిలేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. ఈ బ్యాక్ వాటర్ వలన ఈ గ్రామాలలో పంట నష్టం తీవ్రంగా జరిగింది. వాడి గ్రామం నుండి రాజపేట వరకు మార్గమధ్యలో రోడ్డు ధ్వంసం అయ్యింది,కరెంటు స్తంభాలు విరిగి రోడ్లపై పడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రివ్యూ పెట్టి పరిస్థితిని కనుక్కోవాల్సింది పోయి ముసినది సుందరకరణ రివ్యూ పెట్టడం పై మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలేకుండా పోయిందన్నారు. రెండు రోజులుగా హవెలి ఘనపూర్ మండలంలో ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా, త్రాగునీటి వసతి కూడా లేదు. ఇలాంటి గ్రామాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రజలకు తాగడానికి త్రాగునీటిని తినడానికి భోజనం వసతులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇలాంటి పరిస్థితులలో ఒక హెలికాప్టర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రులకు ముఖ్యమంత్రులకు బీహార్ ఇతర రాష్ట్రాలు తిరగడానికి హెలికాప్టర్ వస్తుంది కానీ ప్రజల ప్రాణాలు కాపాడడానికి హెలికాప్టర్ రాకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ వరదల్లో నష్టం జరిగిన ప్రతి రైతుకు ఎకరాకు 25000 ఆర్థిక సాయం అందించాలని, వరదలో ఇద్దరు చనిపోయిన సత్యనారాయణ, యాదవ్ గౌడ్ కుటుంబానికి చెరో 25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా దూప్సి సింగ్ తండా ప్రజలు రెండు రోజుల్లో వాటర్ లోనే ఉన్నారని త్రాగడానికి త్రాగు నీటిని తినడానికి భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం ద్వారా దొరకని యాదవ్ గౌడ్ శవాన్ని వెతికి వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోరారు. వీరితోపాటు మాజీ సర్పంచ్ చెన్నా గౌడ్,యామి రెడ్డి ,సాయ గౌడ్ , నాయకులు బిక్షపతి రెడ్డి ,హన్మంత్ రెడ్డి ,సిద్దిరాంరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , సాప.సాయిలు , శ్రీనివాస్ ,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ. నరేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్,ఆయాను విధుల నుండి తొలగింపు

నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్

సిడిపిఓ హేమా భార్గవి,




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 28:** అంగన్వాడి విధుల పట్ల నిర్లక్ష్యం వహించి,పిల్లల అస్వస్థత కారణమైన అంగన్వాడీ టీచర్ నవీన,ఆయా రాజమ్మ,ను జిల్లా కలెక్టర్ విధుల నుండి తొలగించినట్లు నర్సాపూర్ ఐసిడిఎస్, సిడిపిఓ హేమ భార్గవి తెలిపారు. గురువారం శివ్వంపేట మండలం పరిధిలో గల రత్నాపూర్ లో గ్రామస్తులతో సిడిపిఓ హేమ భార్గవి,శివ్వంపేట సెక్టార్ సూపర్వైజర్ సంతోష,సమావేశం నిర్వహించారు. రత్నాపూర్ అంగన్వాడి కేంద్రంలో తాగునీటిలో సుందెలుక పడడంతో ఆ నీళ్లు తాగిన ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థత గురికాగా జిల్లా కలెక్టర్,డిఎంహెచ్ఓ,మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి, జిల్లా డిడబ్ల్యూఓ, అధికార యంత్రాంగం తక్షణం అప్రమతమై పిల్లలకు మూడు రోజులపాటు మెరుగైన వైద్యం అందించి. సంపూర్ణ ఆరోగ్యం గా ఉండేలా కృషి చేశారు.ఈ విషయమై అధికారుల ఆదేశాల మేరకు రత్నాపూర్ లో పిల్లల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులతో సమావేశం నిర్వహించగా అంగన్వాడి టీచర నవీన, ఆయా రాజమ్మ,పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీచర్, ఆయాను విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. రత్నాపూర్ అంగన్వాడి కేంద్రం బాధ్యతలను మరో అంగన్వాడి టీచర్ కు అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో అంగన్వాడీ టీచర్, ఆయాలను నియమించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## నీటి పాలైన పత్తి పంట



**అందోలు, ఆగస్టు 28, (ప్రజాజ్యోతి):** మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు తమ పంట పొలాల వైపు చూడాలంటే కన్నీరు మున్నీరవుతున్నారు. కొందరు రైతులు వేసిన పంటలు వరదలకు కొట్టుకుపోగా మరికొందరు రైతుల పంటలు నీట మునిగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెసర, మినుము, కందులు, పత్తి పంటలు నీరు పట్టి పాడవుతున్నాయి. తెల్ల బంగారంగా పేరుగాంచిన పత్తి పంటకు పెట్టుబడి ఎక్కువ సమయానికి మందులు పిచికారి చేస్తూ కలుపు తీయడం, సాల్ల మధ్యలో దుక్కి దున్నడం వంటి పనులు చేస్తూ పంట చేతికి వచ్చేవరకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడటంతో పత్తి పంట ఆశించిన స్థాయిలో పండుతుందని రైతులు భావించారు. కానీ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంట నీరు పట్టి దెబ్బతింటుంది. కొన్నిచోట్ల నీట మునిగింది. ఈ కారణంగా దిగుబడి తగ్గి, పెట్టిన పెట్టుబడి కూడా రాదేమోనని రైతులు దిగులు పడుతున్నారు. అధిక వర్షాలకు తమ పంటలు పాడవుతున్నాయని కనీసం పెట్టుబడి కూడా వచ్చేలా లేదని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా రాయపోల్ మండల కేంద్రంలో రాతి గణపతి విగ్రహం

రాష్ట్ర కుట్టుల కాలం నుంచే పూజలు

ప్రతి గణపతి పండుగ కు పురాతన రాతి గణపతి విగ్రహానికి నవరాత్రుల వరకు పూజలు నిర్వహిస్తారు



**రాయపోల్ ఆగస్టు 28 ప్రజాజ్యోతి వినాయక చవితి వేళ** సిద్దిపేట జిల్లాలో రాయపోల్ మండలంలో పురాతన కాలానికి చెందిన రాతి గణపతి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయం లేకుండా ఏర్పాటు చేసిన ఈ భారీ విగ్రహానికి ఘన చరిత్ర ఉందని స్థానికులు అంటున్నారు. ఐదడుగులకుపైగా ఎత్తుతో.. బంగారు వర్ణంలో ధగధగ మెరుస్తూ కనిపించే ఈ విగ్రహం ఉన్న చోట ఇటీవలే ఆలయాన్ని నిర్మించారు. ఆలయం వెలుపల భారీ రాతి ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు.అప్పట్లో రావిప్రోలుగా పిలువబడిన ఈ గ్రామంలో గావుండ హువిన అనే రాజు కొడుకు జువ్విరడ్డి గణపతి విగ్రహ ప్రతిష్ట చేసినట్టుగా ఆధారాలున్నాయి. కళ్యాణీ చాళుక్య చక్రవర్తి ఆహవనమల్ల 1వ సోమేశ్వరుడి కాలం నాటి శాసనంలో ఈ విగ్రహం క్రీ.శ.1048 నాటిదని రాసి ఉంది. ఈమధ్యే నిర్మించిన ఆలయం లలితాసనంలో కనిపిస్తున్న శిల్పం శైలిని బట్టి 8, 9 శతాబ్దాల కాలంనాటి రాష్ట్ర కూటుల నాటిది అయి ఉంటుందని చరిత్ర పరిశోధకులు చెబుతున్నారు. అయితే.. పురావస్తు శాఖ అధికారులు ఈ భారీ రాతి విగ్రహంపై పూర్తిగా అధ్యయనం జరిపి.. దీని ప్రతిష్ట, ప్రత్యేకతలను వెలుగులోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమైన ప్రభుత్వ యంత్రాంగం

**మంత్రి దామోదర రాజ నర్సింహా**

**మెదక్ (ప్రజాజ్యోతి ) 28 ఆగస్టు :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ మెదక్ జిల్లాలోని రామాయంపేట లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన. వరద బాధితులతో మాట్లాడారు . లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు . గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు . గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం ,రెవిన్యూ , పోలీసులు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారన్నారు . ఇద్దరూ వ్యక్తులుగల్లంతయ్యారన్నారు వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు . జిల్లా కు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరద ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు. గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. మెదక్ జిల్లాలోని రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరదని ఉద్రిత్తిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. రామాయంపేటలోని వరద ప్రభావిత ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాం పేట మల్కా చెరువు , కోనాపూర్ , నందిగామ రోడ్డు లో దెబ్బ తిన్న బ్రిడ్జి , సాయి చెరువు అలుగు లను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహా



పరిశీలించారు. వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనా లు రూపొందిస్తున్నారన్నారుగత 50 ఏళ్ల చరిత్రలో ఇంతటి వర్షం కురవలేదన్నారు . రామాయంపేట , కామారెడ్డి, మెదక్ లలోని కొన్ని మండలాలలో, ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయింద అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు , రాష్ట్ర , జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా .

# భారీ వర్షాలకు మండలంలోని అలుగులు పారుతున్న చెరువులు



**-పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం.**

**-లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇండ్లలోకి చేరిన వర్షం నీరు.**

**రాయపోల్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి** గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాయపోల్ మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం ఉదయం గురువారం అర్ధరాత్రి మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీలు,ఇండ్లలోకి భారీగా వర్షం నీరు చేరింది. బుధవారం 69.5 మీ.మీ , 50.4 మీ.మీ వర్షపాతం నమోదయింది. అలాగే అన్ని గ్రామాలలో చెరువులు కుంటలు నిండి మత్తడి దుంకుతున్నాయి. పలు గ్రామాలకు రోడ్లపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. అనాజీపూర్ చెరువు నిండి మత్తడి దుంకడంతో రాయపోల్- అనాజీపూర్ గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొత్తపల్లి చెరువు నుండి ముత్తటి దుంకడంతో రాంసాగర్ - కొత్తపల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేశారు. మంతూర్-అనాజిపూర్ గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. అలాగే రాయపోల్,





మంతూర్ గ్రామంలో పలు కాలనీలు జలమయమయ్యాయి. ఇండ్లలోకి నీరు చేరాయి. ప్రజలు బయటకు వెళ్లాలని పరిస్థితి. ఎక్కడ మురికి కాలువలు ఉన్నాయో, ఎక్కడ రోడ్లపై గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితులు ఉన్నాయి. శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోతాయేమోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలలో సరైన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాక వరద నీరు ఇలా ఇండ్లలోకి వస్తున్నాయని, మురికికాలువలు సరిగ్గా శుభ్రం చేయక వాటిలో ఉండే చెత్తాచెదారం, మట్టి ఎప్పటికప్పుడు తీసివేయకపోవడం, ఎప్పుడో ఒకసారి తీస్తే ఆ చెత్త, మట్టి కుప్పలను తీసివేయక అక్కడే ఉంచడంతో ఏదావిధిగా మళ్లీ ఆ చెత్త,మట్టి మురికికాలువలోకి చేరుతుంది. దానితో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీటితో మురికి కాలువలు నిండిపోయి కాలనీలు జలమయం అవుతున్నాయి. దానివల్ల ఇండ్లలోకి వర్షపు నీరు వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మురికి కాలువల మరమ్మతులు చేపట్టి ఇండ్లలోకి వరదనీరు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిండిన చెరువులు, కుంటలను తహసిల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీవో బాలయ్య, ఎస్సై మానస పరిశీలించి రోడ్లమీదకు వరద నీరు చేరిన ప్రదేశాలలో ప్రజలను వెళ్లకుండా అప్రమత్తం చేస్తున్నారు.

## కొండపాకలో కుండపోత వర్షాలు


నిండిన చెరువులు



**కొండపాక, ఆగస్టు 27:(ప్రజాజ్యోతి):-** సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వర్షాలు కొండపాక మండలంలో తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లు జలమయమయ్యాయి. రహదారులు దెబ్బతిని రవాణా అంతరాయం ఏర్పడింది. దుద్దెడనుండి బందారం, అంకిరెడ్డిపల్లి. దర్గా. అర్జున్ పట్ల గ్రామాలకు వెళ్లే రోడ్డు దుద్దేడసమీపంలో వరదకు కొట్టుకపోవడంతో ఆ యగ్రామాలకు వెళ్లే ప్రజలకు అంతరాయం ఏర్పడింది , కునూరుపల్లి మండలంలోని కలకలమ్మ చెరువు కట్ట పైన కోతకుగురి కావడంతో జెసిబి తో మరమ్మతులు చేశారు గ్రామాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. అనేక కుటుంబాలు ఇళ్లలోనే ఇరుక్కుపోయాయి. కొన్నిచోట్ల చెరువులు పొంగిపొర్లి పొలాల్లో నీరు చేరింది. వెలికట్ట పరిధిలోని ఆరే పెల్లి సబ్ స్టేషన్ లోకి వరదనిరు చేయడంతో ఏ ఈ సత్యం జెసిబి సహాయంతో వరద నీటిని తొలగించారు గత సంవత్సరంలో ఇదే మాదిరిగా వర్షం నీరు సబ్ స్టేషన్ లోకి చేరి విద్యుత్తుకు తీవ్ర అంతరాయం ఏర్పడినప్పటికీ మరమ్మతులు చేయలేదు ఇప్పటికైనా నీరు రాకుండా మరమ్మతులు చేయించాలని సత్యం ప్రభుత్వాన్ని కోరారు . మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పురాతన ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.....నిండిన చెరువులు ..మండల పరిధిలోని బందారం చెరువు తప్ప మిగిలిన అన్ని చెరువులు నిండి అలుగు పారుతున్నాయి. కొండపాక పరిసర ప్రాంతాలలో కురిసిన భారీ వర్షానికి దుద్దెడ వాగు ప్రమాదము అంచున ప్రవహిస్తుంది వెలికట్ట సమీపంలో 365 జాతీయ రహదారిపై నీరు చేరింది కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు నెలకొరడంతో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడింది.

## మట్టి గణపతులను ప్రతిష్టించిన బృందాన్ని

సన్మానించనున్న శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ



**రాయపోల్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి** గత 21 సంవత్సరాలనుండి మట్టి గణపతులను పంపిణి చేసిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక సమాజం సంస్థ సంస్థ వినాయక చవితి సందర్భంగా తో కాకుండా మట్టి గణపతులను ప్రతిష్టించిన వారిని గత సంవత్సరం రామకోటి సంస్థ ఎందరినో సన్మానించించి ప్రోత్సాహించింది. అదే విధంగా ఈ సారీ కూడా సన్మానించి ప్రోత్సాహిస్తామని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. కళాత్మకంగా గణపతులను తయారు చేసిన వారిని కూడా రామకోటి సంస్థ సన్మానించనుందన్నారు. సమయానికి అనుగూనంగా వినాయక చవితి నవరాత్రోత్సవాళ్ళో రామకోటి సంస్థ కొన్ని గణపతుల చిత్రాలను కూడా చిత్రించి ఆవిష్కరిస్తుందన్నారు.

# వెన్నెల్లో సూర్యుడు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్

**,,,,, 1000 గోల్స్ సాధించి హాకీ చరిత్రలో నిలిచాడు,,,**

**,, ప్రపంచ నియంత హిట్లర్ను ఆశ్చర్యపరిచి జర్మనీ ఓడించాడు,,,,**

**, సేనాధిపతి పదవినిచ్చి ఆశ చూపిన హిట్లర్కు నా దేశాన్ని అమ్మకానికి పెట్టను అని చెప్పాడు,,,,**

**, మూడుసార్లు వరుసగా భారతదేశానికి ఒలంపిక్ బంగారు పథకాలు అందించాడు,,**

**,, క్రికెట్ గాడ్ ఫాదర్ బ్రాడ్మెట్ తో ప్రశంసపొందాడు,,,**

**,, జీవితమంతా అంకితభావంతో దేశ కీర్తిని పెంచాడు,,,**

**, అసమాన ఆ హాకీ వీరుని పేరుపై ఎన్నో గౌరవ పురస్కారాలు,**

**,,,, ఆయన జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవం గా ప్రకటించారు,,,**

**, ఈ గొప్ప క్రీడాకారుని కాంస్య విగ్రహాన్ని మెదక్ స్టేడియం వద్ద మళ్లీ స్థాపించాలి,,,,,**

**ఆయన విగ్రహ స్థాపన జరగాలని కోరుతున్న క్రీడా శిక్షకులు క్రీడాకారులు,,,,,**



ప్రజా జ్యోతి రామాయంపేట ఆగస్టు 28 అసమాన నైపుణ్యత కఠోర సాధన తిరుగులేని ఏకాగ్రత శరీర వ్యాయామం నిరంతర పోరాట ప్రతిభ ఇవన్నీ ఉత్తమ క్రీడాకారుని అత్యున్నత ,,మార్గానికి సోపానాలు ఒక క్రీడాకారుడు కింది స్థాయి నుంచి ఉన్నత ప్రపంచ స్థాయికి ఎదగడానికి ఎన్నో ఏండ్లు ప్రయత్నించవలసి ఉంటుంది, అలా సాధన తో గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగడానికి ఎన్నో అవంతరాలను పోటీలను అధిగమించాలి, ఇక ప్రపంచ స్థాయికి ఎదగాలంటే వందల దేశాల నైపుణ్యాల కంటే అత్యున్నత నైపుణ్యాన్ని ప్రదర్శించవలసి ఉంటుంది. కానీ అందులోనే మార్మికమైన ప్రదర్శన కనబరిస్తే అద్భుతాలను మహాద్భుతంగా మారుతుంది.మనదేశంలో పుట్టిన ఒక మహా క్రీడాకారుని ప్రపంచ హాకీ చరిత్రలో నవరత్నాలు లిఖించబడింది.ఆయనే మేజర్ ధ్యాన్ చంద్ ఆయన సాధించిన హాకీ క్రీడా విజయాలు ఇప్పటికీ ఎప్పటికీ కూడా తిరిగి రాయలేకుండా చరిత్రలో నిలిచిపోయాయి. అంటే ఆయన భావి భారత ప్రపంచ క్రీడాకారులకు మార్గదర్శి గా నిలిచిపోయారు. ధ్యాన్చంద్ 1905 ఆగస్టు 29న అలహాబాద్ లో జన్మించారు. వారి తల్లిదండ్రులకి తనతో పాటు సోదరులు కూడా ఉన్నారు ధ్యాన్చంద్ అన్న ఇతన్ని హాకీ ఆడమని ప్రోత్సహించడంతో 16 సంవత్సరాల వయసునుండే హాకీ ఆడడం సాధన చేయడం ప్రారంభించాడు. అనితరమైన ఆయన సాధన ఆరాధ్య భావంతో హాకీ సాధన చేయడం ప్రారంభించాడు.హాకీ స్టిక్ ను తల కింద పెట్టుకొని నిద్రించేవాడు సైన్యంలో చేరిన తర్వాత ప్రత్యేకంగా ఆయన ప్రాక్టీస్ నిర్వహించేవాడు. వెన్నెల రాత్రుల్లో ఒక్కడే రాత్రంతా చేసేవాడు అతన్ని చంద్రుడు చాంద్ అనే పేరు పెట్టి పిలిచేవారు. ఆస్ట్రేలియా పర్యటనలో అతడు హాకీ టీం తో పర్యటించినప్పుడు..500 పైగా గోల్స్ ఇండియా ఆ దేశాలపై సాధించింది. నీ వాటిలో 230 గోల్స్ ధ్యాన చంద్ సాధించాడు. ఒలంపిక్ లో భారతదేశానికి వరుసగా 19 28 1932 1936 సారధిగా బంగారు పతకాలను అందించాడు. క్రీడా చరిత లో వెయ్యి గోలు సాధించి ఎప్పటికీ ఎవరు కూడా సాధించని ఘనతసాధించి పెట్టాడు. 1936 ఆగస్టు 15 ఒలంపిక్స్ ఫైనల్ మ్యాచ్ జర్మనీ దేశం బెర్లిన్ లో జరుగుతున్న సమయంలో ప్రపంచ నియంత హిట్లర్ స్టేడియంలో కూర్చొని జర్మనీ భారత్ మధ్య జరుగుతున్న ఆటను గమనిస్తున్న సమయంలో ధ్యాన్చంద్ తన హాకీ స్టిక్ తో ప్రత్యర్థి ఆటగాలను మాయాజాలంతో హాకీ పంతులు స్టిక్ కు అంటుకున్నదా అన్నట్లు తీసుకువెళ్లి గోళ్లు 8 ,,1 గోల్తో సాధించాడు. అంతా చూస్తున్న హిట్లర్ ధ్యాన్చంద్ వద్దకు వచ్చి మా దేశ పౌరసత్వం ఇచ్చి సేనాధిపతి పదవి ఇస్తాను వస్తావా అని అడిగాడు. కానీ ధ్యాన్చంద్ ఏమాత్రం తోనిక కుండ ఆ దేశాన్ని నేను అమ్మదల్చుకోలేదు. అని జవాబు ఇచ్చాడు ఇక్కడున్న వారంతా ఎంతో భయపడుతున్నారు. ఎందుకంటే ప్రపంచ నియంత ముందు అలా మాట్లాడితే ఏ శిక్ష విధిస్తాడు అని అనుకున్నారు.కానీ హిట్లర్ మాత్రం అతని ధైర్యానికి దేశభక్తికి ఎంతో ప్రశంసించాడు. మైదానంలో పాదరసముల కదులుతూ బంతి హాకీ స్టిక్ కు అంటుకున్నదా అంటుకునే మాయజాలంతో మంత్రముగా ప్రత్యర్థులను మాయ చేసి గోల్కొట్టే నైపుణ్యానికి హాకీ మాంత్రికునిగా పేరు పెట్టారు ఇలాంటి క్రీడాకారుడు భారతదేశంలో పుట్టడం భారతదేశానికి ప్రపంచ చరిత్రలో వన్నె తేవడం భారతీయుల అదృష్టంగా భావించాలి అతని పేరుపై లో ఒక మైదానం యూనివర్సిటీలో ఒక భాగానికి ఆయన పేరు పెట్టారు కానీ ఇంత అత్యున్నత హాకీ మాంత్రికునికి ఇప్పటివరకు భారత అత్యున్నత భారతరత్న ఇవ్వకపోవడం విచారకరమని క్రీడా పండితులు అంటున్నారు ఆయన జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవం గా ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికైనా ఆయనకు భారతరత్న ఇస్తే ప్రపంచమంతా కూడా సంతోషిస్తుంది. ప్రశంసిస్తుంది మెదక్ పట్టణంలో గత 10 సంవత్సరాల క్రితం క్రీడాకారులు క్రీడా శిక్షకులు అభిమానులంతా కలిసి నేటి ఇందిరా గాంధీ స్టేడియం ముందు ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు ప్రతి సంవత్సరం అక్కడే ఆయన జన్మదిన జరుపుకోవడం తెలంగాణలోనే రెండవ ధ్యాన్చంద్ విగ్రహంగా మెదక్ పట్టణానికి కానీ గత నాలుగు సంవత్సరాల క్రితం రాజకీయ దుర్బుద్ధి మరియు అధికారుల నిర్లక్ష్యం వల్ల విగ్రహాన్ని తొలగించి అక్కడ ఇప్పటివరకు ఏమి కూడా నిర్మించకుండా ఉండడమే కాకుండా నేను విగ్రహాన్ని స్టేడియంలో మూలలో ముక్కలుగా చేయడం అభిమానులకు ఎంతో బాధ కలిగించింది. ఇప్పటికైనా ఆయన విగ్రహాన్ని తిరిగి ఆ స్థలంలో కలెక్టర్ మున్సిపల్ అధికారులు తిరిగి నిర్మించాలని క్రీడాభిమానులకు యొక్క చరిత్ర ఆయన ఆశీస్సులు క్రీడాకారులు ఉత్తేజం చెందడానికి అవసరమవుతుంది.ఈ విషయమై మెదక్ మత్త భూపతిపూర్ వ్యాయామ ఉపాధ్యాయుడు. మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టంగా ధ్యాన్చంద్ విగ్రహం వల్ల క్రీడాకారుల్లో సాధన ముందుకు వెళుతుందన్నారు ఒక విగ్రహం స్ఫూర్తి చరిత్ర క్రీడాకారుల కోసం కాబట్టి వెంటనే విగ్రహాన్ని అక్కడ తిరిగి స్థాపించాలని ఆయన కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్రికెట్ అధ్యక్షుడైన బసన్నపల్లి మల్లేష్.మాట్లాడుతూ ఒక లెజెండ్ క్రీడాకారుడు అయినా ఆయన స్ఫూర్తి ప్రపంచమే కోరుకుంటున్నప్పుడు భారతదేశ క్రీడాకారులకు ధ్యాన్చంద్ చరిత స్ఫూర్తి కలగాలంటే తప్పనిసరిగా మెదక్ పట్టణంలో అక్కడ ఆయన విగ్రహాన్ని స్థాపించాలని ఎమ్మెల్యే కలెక్టర్ డివై ఎస్ ఓ మున్సిపల్ అధికారులు ముందుకు వచ్చి డిమాండ్ చేశారు. రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అండ్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా ధ్యాన్చంద్ జన్మదినం సందర్భంగా క్రీడా పోటీలు రన్నింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు ఆయన స్వరకార్థం హాకీ క్రీడను ప్రదర్శనగా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు .


## ఘనంగా మండల కేంద్రంలోని వినాయక చవితి పండుగ ఉత్సవాలు

వినాయక చవితి పండుగ సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలో పురాతన రాతి విగ్రహానికి పూజలు చేసిన ఎస్ఐ మానస



**రాయపోల్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని బుధవారం రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వాడ వాడలో విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపాలలో ప్రతిష్ఠించారు. వినాయకుని కోసం ఏర్పాటు చేసిన మండపాలను విద్యుత్ కాంతుల దీపాలతోటి మామిడి తోరణాలు అరటి ఆకులు పూలమాలతో అంగరంగ వైభవంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం, సాయంత్రం ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో భజనలు, భక్తి పాటల తోటి ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రాయపోలు మండల కేంద్రంలో అతి పురాతన గణపతి ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద ఎస్సై కుంచెం మానస ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ శాఖ వారు శాంతిభద్రతలు, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా జాగ్రత్త నిబంధనలు పాటించే విధంగా ఏర్పాట్లు చేయాలని వినాయక విగ్రహ ఉత్సవ కమిటీలకు సూచించడం జరిగింది. అలాగే మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక,భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలని ముందే సూచించడం జరిగింది. కావున భక్తులు అన్నీ జాగ్రత్తలు తీసుకుంటూ గ్రామాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించిన బీజేపి నాయకులు



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 28 :** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా, గురువారం రోజున బీజేపి నాయకులు, ఎమ్మెల్యే కవ్వంపల్లికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ పరామర్శించడం జరిగింది. రాజేశం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనకొండ నాగేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, దండు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల క్షేమమే లక్ష్యం

జల ప్రళయం.... చాపర్ ద్వార మెదక్ చేరుకున్న సీఎం

ఎడతెరిపిలేని వర్ష బీభత్సం

జిల్లా కకావికలం

జలమయమైన మెతుకు సీమ

40 ఏళ్ల తర్వాత భారీ వర్షం

ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించాలి.

జిల్లాలో భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో పాలన యంత్రాంగం తీరు అభినందనీయం

యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును చరవాణి ద్వారా ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భారీ వర్షాలు వరదలపై జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన సహాయక చర్యలను వివరించిన జిల్లా కలెక్టర్ రాహుల్

పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గౌరవ వందన స్వీకరించిన ముఖ్యమంత్రి

స్వాగతం తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు.



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) 28 ఆగస్టు** : ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.మెదక్ జిల్లాలో గురువారం సాయంత్రం ఒక గంట పాటు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సాయంత్రం ఐదు 5.20 నిమిషాలకు మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. అధికారులతో సమీక్షించిన అనంతరం ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి 6.20కు తిరుగు ప్రయాణమయ్యారు.భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు వరదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని అటువంటి విపత్తుల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి నష్టం పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం ఆస్తి నష్టం ప్రాణనష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు వరదలు ముంచేత్తుతున్న కారణంగా వాగులు చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి లు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్ వీడియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాలను భద్రపరచాలని సూచించారు. వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించా లన్నారు.జిల్లాల యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్ప్లే చేస్తూ ఉన్నామని రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని నానో యూరియా పై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. చివరగా ఫ్లడ్ ఎఫక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుతో పాటు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

**- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**దౌల్తాబాద్, ఆగస్టు 28, (ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా భారీగా అకాల వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సూరంపల్లి, దొమ్మాట, గాజులపల్లి గ్రామాల చెరువులను రోడ్లను పరిశీలించారు. గత రెండు రోజుల నుండి విస్తృతంగా వర్షాలు పడడంతో దౌల్తాబాద్, రాందాస్ చెరువు జేరిపోతుల వాగు ఉప్పర చెరువు గోవిందాపూర్ భారీగా అలుగులు పాడడంతో వాగులు వంకలు చెరువులు అలుగులు పోవడంతో రోడ్లపై నుండి వర్షం నీరు పోవడంతో రోడ్లన్నీ ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచి పోవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ చెరువు కుంటలు నిండు కుండల్లా ఉన్నాయని భారీ వర్షాలు కురిసినప్పుడు, చెరువు కట్టల పరిస్థితిని గమనించి అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలియజేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లే ముందు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని మత్స్యకారులకు తెలియజేశారు. విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దని, విద్యుత్ సమస్యలు ఏర్పడితే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. అకాల వర్షాల మూలంగా వరి మొక్కజొన్న పత్తి పంటలు భారీగా నీటిలో మునగడంతో రైతులకు భారీగా పంట నష్టం జరుగుతుందని అధికారులు పంటలను పరిశీలన చేసి ప్రభుత్వంకు నివేదిక పంపాలని ఆయన ఆదేశించారు. పంటలు నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ రణం శ్రీనివాస్ గౌడ్, బీ.ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్, తాజా మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రావు, పంజా స్వామి, కనకయ్య, షబ్బీర్ తోపాటు రైతులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పట్టణంలో జలమయం అవుతున్న ప్రాంతాలలో శాశ్వత పరిష్కారం చూపాలి..

› జలమయం అయిన ప్రాంతాలలో సిపిఎం బృందం పర్యటన.



**సిద్దిపేట ఆగస్టు 28, (ప్రజాజ్యోతి)** సిద్దిపేట పట్టణంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సిద్దిపేట పట్టణంలోని శ్రీనివాస నగర్, శ్రీనగర్ కాలనీ, శివాజీ నగర్ ప్రాంతాలలోని కాలనీలలో జలమయమై ఇళ్లలోకి, దుకాణ సముదాయాలలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితికి కారణం నీటి ప్రవాహానికి సరైన మార్గం లేక అడ్డగోలుగా లోతట్టు ప్రాంతాలలో విచ్చలవిడిగా నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, నాళాలు సరిగ్గా లేకపోవడం, ప్రధాన డ్రైనేజీ కోమటి చెరువు నుండి వచ్చే ప్రవాహానికి ఆటకంగా అనేక నిర్మాణాలు చేపట్టడం వలన ఈ ప్రాంతాలలో జలమయమైపోయాయనీ సిపిఎం బృందం నాయకులన్నారు. సిద్దిపేట పట్టణంలోని జలమయమైన ప్రాంతాలలో సిపిఎం బృందం పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో మాస్టర్ ప్లాన్ లేక విచ్చలవిడిగా నీటి ప్రవాహం ప్రవహించే ఏరియాలలో ప్రధాన డ్రైనేజీ కోమటి చెరువు నుండి వచ్చే ప్రధాన కాలువలకు అడ్డంగా అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం, విచ్చలవిడిగా అధికారులు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం మూలంగా నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడ మూలంగా కాలనీలలోకి నీరు చేరి జలమయమయ్యాయి అని అనేక ఇండ్లలోకి, దుకాణ సముదాయాలలోకి నీరు చేరి తీవ్రంగా నష్టపోయారని అన్నారు. చిన్న చిన్న వర్షాలకే గతంలో పాత బస్టాండు నుండి కొత్త బస్టాండ్ వరకు రోడ్డుపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని గతంలో అనేకసార్లు ఈ పరిస్థితులు ఏర్పడ్డ పరిష్కారానికి ఏమాత్రం ప్రయత్నం చేయకపోవడం మూలంగానే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయనీ అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. జలమయమైన ప్రాంతాలలో వరద నీరు వల్ల షాపుల్లోకి మీరు వెళ్లి తీవ్రంగా నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని, ఇండ్లలో కి నీరు చేరి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాలలో పక్కా ప్రణాళికతో కాలనీలలోకి వరదలు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని తెలిపారు. ఈ బృందంలో సిపిఎం సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు జాలిగాపు శిరీష, పట్టణ కమిటీ సభ్యులు కొండం సంజీవ్ కుమార్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉన్న అధికారులు

- క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు



**సిద్దిపేట, ఆగస్టు28 (ప్రజాజ్యోతి)బీ-** సిద్దిపేట పట్టణంలో కురుస్తున్న వర్షాలతో అధికారులు, మునిసిపల్ పాలకవర్గ సభ్యులు వెనువెంటనే స్పందించి ప్రజలను అప్రమత్తం చేశారు..కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో పలు వార్డుల కౌన్సిల్ సభ్యులు లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు. మొదటగా హరిప్రియ నగర్ వీధి నెంబర్ 4 లో పర్యటించి, భారీ వర్షాల నేపథ్యంలో ఎవరు కూడా బయటికి రావద్దని ప్రజలకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయం వెనుక వైపు ఉన్నటువంటి కెనాల్ లో నీటి ప్రవాహం అధికంగా ఉందని సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి ఇళ్లకు కెనాల్ కు మధ్య వ్యత్యాసం ఏర్పడేలా భారీకేట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కెనాల్ వద్ద ఉన్న నివాసితులతో మాట్లాడుతూ వర్ష ప్రభావం అధికంగా ఉన్నందున అనవసరంగా బయటకు రావద్దని చిన్న పిల్లలను, వృద్ధులను ఎట్టి పరిస్థితులలో బయటకి పంపవద్దని సూచించారు. అనంతరం లోహిత్ సాయి హాస్పిటల్ వద్ద వర్షపు ప్రవాహపు నీరు సులభంగా తరలి వెళ్లేలా %జీజదీ% ల సహాయంతో మట్టి పూడిక తీయించి నీరు వెళ్లేలా చేశారు. 5,20 వ వార్డులలో సైతం పర్యటించి లోతట్టు ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు తగు జాగ్రత్తలను ఇవ్వడం జరిగింది. వర్షపు నీటిలో స్తంభించిన ప్రజలతో మాట్లాడుతూ మెదక్ రామయంపేట్ గొలుసుకట్టు నీటి అధిక ప్రవాహం వలన పట్టణంలో నీటి ప్రవాహం పెరిగిందని నీటి ప్రవాహం తగ్గేవరకు ఎవరు కూడా బయటికి వెళ్ళవద్దని సూచించారు. నర్సాపురం చెరువు వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పటికీ నీరు నెమ్మదిగా వెళ్లడం వలన నీటి మత్తడిని నిర్మాణాన్ని జేసీ బి సహాయంతో తొలగించి నీరు త్వరగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. బావిస్కాన్ పూల్ వద్ద ప్రవాహపు నీరు నిలిచాయన్న సమాచారంతో వెంటనే సాయంతో సమస్యను పరిష్కరించారు. తదుపరి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తో కలిసి కోమటి చెరువు పై, శ్రీనివాస థియేటర్ మెయిన్ రోడ్డు, లోహిత్ సాయి హాస్పిటల్ ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో ప్రజా ప్రతినిధులు మాజీ మునిసిపల్ చైర్మన్ కడవెరుగు రాజనర్సు, నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, ఎడ్ల అరవింద్ రెడ్డి, వినోద్ గౌడ్, పాల సాయిరాం, తిరుమల్ రెడ్డి, బందారం రాజు, రియాజుద్దీన్ గార్లు మరియు అధికారులు డి ఈ ఈ ప్రేరణ, ఏ ఈ ఈ పృథ్వీ, టి పి ఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుక్షణం అప్రమత్తం కరెంట్ విషయంలో మరింత జాగ్రత్త





**సమన్వయంతో విధులు నిర్వహించాలి**

**అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు**

**పోలీస్ కమిషనర్ అనురాధ**



**సిద్దిపేట,ఆగస్టు 28, (ప్రజాజ్యోతి):-** జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీసు కమిషనర్ అనురాధ సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని, జిల్లాలో కూడవెల్లి, మోయ తుమ్మెద వాగు శనిగరం చెరువు, కోమటి చెరువు, గజ్వేల్ పాండవుల, ఊడవెల్లి వాగు వెళ్లే దారి వెంట ఉన్న గ్రామాలు, ప్రజ్ఞాపూర్ ఊర చెరువు, ఉధృతంగా నీటి ప్రవాహంతో వెళు తున్నందున రహదారిపై ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసులకు సూచించారు. మరియు సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు, చెట్లు చెట్ల కొమ్మలు, కట్టెలు, లేదా స్టాపర్స్ పెట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలతో మరియు ప్రజాప్రతినిధుల తో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కావున అలాంటి ఇళ్ళల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు. నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా వరత ఉధ్ధృతి ఎక్కువ ఉన్న ప్రదేశాలలో ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. అలాగే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ నెంబర్లకు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామన్నారు.

## యూరియా కొరతలేదంటూ అబద్ధలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 28:** రాష్ట్రంలో యూరియా కొరత లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలాడుతుందని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ లింగాల అర్జున్ అన్నారు. ఒకవైపు యూరియా కొరతతో పాటు, మరోవైపు భారీ వర్షాలతో రాష్టం ఉక్కిరి బిక్కిరి అవుతుంటే బీహార్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని ఎద్దెవా చేశారు. రాష్ట్ర రైతాంగం, ప్రజలు సమస్యలతో సతమతం అవుతుంటే, ఇక్కడ సమస్యలను వదిలేసి ఒలంపిక్స్, సినీనిర్మాతలతో సమీక్ష నిర్వహిస్తున్నారని విమర్శించారు. రైతులు, ప్రజల ప్రాణాలంటే ముఖ్యమంత్రికి లెక్కలేదని అర్జున్ విమర్శించారు.

## భారీ వర్షానికి జలమయమైన మోడల్ స్కూల్

ѕసమస్యను పరిష్కరించాలని కోరుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 28:** రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు బెజ్జంకి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) ఆవరణలోకి వరద నీరు చేరి జలమయం అయ్యింది. పాఠశాల చుట్టూ నీరు నిలిచి పోవడం వలన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందికి గురికావడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు



**చిన్నకోడూరు, ఆగస్టు 28, (ప్రజాజ్యోతి): -**భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, చెక్ డ్యాములు పొంగి పొర్లుతున్నాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడడంతో పోలీస్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఇతర మార్గాల ద్వారా ఆయా గ్రామాలకు ప్రజలు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. మండల పరిధి రామునిపట్ల, గోనెపల్లి గ్రామాల మధ్యలో ఉన్న వాగుపై నుండి నీరు ప్రవహిస్తుండడంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలను అధికారులు మూసి వేసారు. గురువారం నాడు జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు మండల అధికారులు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జనార్ధన్, ఎంపిఓ సోమిరెడ్డి, ఎస్.ఐ. సైఫ్ అలీ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరులకు ఘనంగా నివాళులు



ఎర్ర బోస్ అశోకు, తుప్పతి రాజు తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాల, ఆగస్టు 28(ప్రజాజ్యోతి):**బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరులకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి నేతృత్వంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ముగ్గురు అమరవీరులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. విద్యుత్ పోరాట అమరవీరుల పోరాట స్ఫూర్తితో నేటి యువత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాల వల్లనే నేటికీ పాలక ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రజలందరికీ ఉచిత విద్యుత్ అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీహరి, ముత్యాల ప్రభాకర్, బోయిన మల్లేశం, ఎస్‌డి ఇబ్రహీం, ఎర్ర బోస్ అశోకు, తుప్పతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణంలో వర్షాల కారణంగా ఏర్పడిన సమస్యలపై సిపిఎం ఆందోళన



కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు,పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి,శాఖ కార్యదర్శులు ముస్త్యాల ప్రభాకర్,బోయిన మల్లేశం,ఎస్ డి ఇబ్రహీం,ఎర్రబోసు అశోక్, తుప్పతి రాజు తదితరులు పాల్గొన్నారు

**చేర్యాల ఆగస్టు28(ప్రజాజ్యోతి):**చేర్యాల పట్టణంలో వర్షాల కారణంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వహించారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు. పట్టణంలోని పలు వార్డుల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముందుచూపుతో సమస్యలను పరిష్కరించాల్సిన కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచి పట్టణ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఆఫీసును ముట్టడిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు,పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి,శాఖ కార్యదర్శులు ముస్త్యాల ప్రభాకర్,బోయిన మల్లేశం,ఎస్ డి ఇబ్రహీం,ఎర్రబోసు అశోక్, తుప్పతి రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల క్షేమమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయానికి చేరుకుని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు వరదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని అటువంటి విపత్తుల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి నష్టం పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం ఆస్తి నష్టం ప్రాణనష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు.

మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు వరదలు ముంచేత్తుతున్న కారణంగా వాగులు చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి లు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్ వీడియో క్యాప్చర్ ద్వారా

జిల్లాలో జరిగిన సమగ్ర వివరాలను భద్రపరచాలని సూచించారు. వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.జిల్లాల యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్ప్లే చేస్తూ ఉన్నామని రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే



యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని నానో యూరియా పై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. చివరగా ఫ్లడ్ ఎఫక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుతో పాటు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న కూడవెల్లి వాగు

– ప్రజల ఇబ్బందులు




**తొగుట, ఆగస్టు 28, (ప్రజాజ్యోతి):–** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు తొగుట మండలంలోని చందాపూర్, రాంపూర్, వాగు గడ్డ, ప్రాంతంలో కూడవెల్లి వాగు ఉధృతంగా ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్డుపైకి పైనుండి వెళుతున్న నీటి ప్రవాహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ, ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబంధిత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు.ఎక్కడ ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని తెలిపారు. అవసరమైన చోట ఎస్డిఆర్ఎఫ్ బృందాల సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. నీటి ప్రవాహం ఉన్న ప్రదేశాలలో రోడ్లను బ్లాక్ చేయాలని సూచించారు. ప్రజలు ప్రయాణికులు వ్యవసాయదారులు పోలీస్ మరియు రెవెన్యూ అధికారుల సూచనలు సలహాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట సిఐ లతీఫ్, రెవిన్యూ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పోలీస్ సిబ్బంది వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.